సీమ కిరణం నంద్యాల కర్నూలు తెలుగు దినపత్రిక



# అరటి రైతులని ఆదుకోండి

సిపిఐ జిల్లా కార్యదర్శి
ఎన్ రంగ నాయుడు



**ప్యాపిలి మార్చి 21 (సీమ కిరణం న్యూస్) :** నంద్యాల జిల్లాలోని అరటి రైతులని ఆదుకుని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్. రంగ నాయుడు ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ సుబ్బారెడ్డి, సోమన్న ,ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కే రాధాకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక ప్యాపిలి మండలం పి ఆర్ పల్లె గ్రామంలో అరటి పంటలను పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో 12 వేల ఎకరాల్లో అరటి పంటను రైతులు సాగు చేశారని ప్యాపిలి మండలంలో దాదాపు 3000 ఎకరాల్లో పంటకి పెట్టుబడి లక్షల్లో పెడితే దిగుబడి వేల లో రావడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఒక ఎకరాకు గుత్త పొలం అయితే రెండు లక్షల రూపాయలు పెట్టుబడి అవుతుందని సొంత పొలం అయితే లక్షన్నర అవుతుందని కానీ ఇప్పుడు యుద్ధం సాకు చెప్పి కనీసం టన్ను కు మూడు వేల నుంచి 4000 వస్తే పూర్తిగా నష్టపోతామని రైతులు వాపోతున్నారు స్థానిక ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి గారు చొరవ తీసుకొని ప్యాపిలి మండలంలోని రైతులను ఆదుకోవాలని డోన్ మార్కెట్ యార్డ్ లో శీతల గిడ్డంగిలో స్టోరేజ్ చేసి కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు తక్షణమే రైతుల దగ్గరకు వెళ్లి పరామర్శించాలని లేకపోతే రైతులు ధైర్యం కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడే ప్రమాదం ఉందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మహేష్, పట్టణ కార్యదర్శి వెంకటేష్, రైతు సంఘం నాయకులు పుల్లయ్య, రామ్మోహన్, బాలసుబ్బయ్య రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా ఈద్ ఉల్ ఫితర్ వేడుకలు







**ప్యాపిలి మార్చి 21 ( సీమ కిరణం న్యూస్) :** మండలంలో ముస్లిం సోదరులు శనివారం ఈద్ ఉల్ ఫితర్ (రంజాన్) వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలో స్థానిక మహబూబ్ సుభాని కట్ట నుంచి ముస్లిం సోదరులు సామూహికంగా తక్బీర్ పఠిస్తూ ఈద్గా చేరుకున్నారు. ఈద్గా లో ప్రభుత్వ ఖాజీ మహబూబ్ ఖాన్ ఆధ్వర్యంలో రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ ఖాజీ ఈద్ ప్రాముఖ్యతను వివరించారు. నెల రోజుల ఉపవాసాల ద్వారా పేదల ఆకలి దప్పుల బాధ స్వయంగా తెలుసుకోవాలన్నదే రంజాన్ ఉద్దేశ్యం అన్నారు. ఉన్నంతలో కొద్దిగా పేదలకు దానధర్మాలు చేయాలన్నారు. ప్రార్థనల అనంతరం పరస్పరం ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. మండల పరిధిలోని రాచర్ల, జలదుర్గం, చిన్న పొదిళ్ల, పోతుదొడ్డి, కొమ్మెమర్రి, ఏనుగుమర్రి, మెట్టుపల్లి గ్రామాల్లోనూ వేడుకలు ఘనంగా జరిగాయి.

# ఘనంగా రంజాన్ వేడుకలు..



**నెల్లూరు, ఆత్మకూరు, ఏ ఎస్ పేట, మార్చ్ 21(సీమ కిరణం న్యూస్) :** ఏ.ఎస్.పేట మండలం, అనుమసముద్రం గ్రామంలో పవిత్ర రంజాన్ పర్వదిన వేడుకలు ఎంతో భక్తి, ఆనంద ఉత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఉదయం ప్రత్యేక నమాజ్‌లు ఆచరించి అల్లాహ్ కరుణ కోసం ప్రార్థనలు చేశారు. గ్రామంలో మసీదు ప్రాంగణం భక్తులతో కళకళలాడుతూ, ప్రతి ఒక్కరు స్నేహభావంతో ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ కలిసి ఈ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవడం విశేషం. ముస్లిం మత పెద్దలు శాంతి, సహనం, దయ వంటి మానవీయ విలువలపై ప్రసంగిస్తూ సమాజంలో ఐక్యత, సౌహార్దత మరింత బలపడాలని కోరారు. యువత కూడా పెద్దల ఆశయాలను కొనసాగిస్తూ సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనడం అభినందనీయం. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పరస్పరం స్వీట్లు పంచుకొని, ప్రేమాభిమానాలతో రంజాన్ పండుగను జరుపుకోవడం గ్రామంలో సోదరభావాన్ని ప్రతిబింబించింది. "రంజాన్ పండుగ మనందరికీ శాంతి, సౌభ్రాతృత్వం, సంతోషాలు తీసుకురావాలి" అని మత పెద్దలు ఆశీర్వదించారు....


# తల్లిదండ్రుల జ్ఞాపకార్థములు అన్నదాన కార్యక్రమం



**డోన్ టౌన్,మార్చి 21,(సీమ కిరణం న్యూస్) :** డోన్ పట్టణంలోని మాలిక్ బాబా సంస్థాన్ ఆలయంలో కుమ్మరి హనుమప్ప, కుమ్మరి వెంకటమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు రిటైర్డ్ హెడ్మాస్టర్ బి.కె. నరసింహులు, ఆయన సతీమణి కుమ్మరి వెంకటరమణమ్మ భక్తులకు శనివారం అన్నదానం నిర్వహించారు. 2023 నుంచి మాలిక్ బాబా సంస్థాన్ ఆలయంలో తల్లిదండ్రుల జ్ఞాపకార్థంతో అన్నదానం నిర్వహిస్తూ వస్తున్నారు. కార్యక్రమంలో మాలిక్ బాబా సంస్థాన్ కమిటీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు రిటైర్డ్ టీచర్, సెక్రటరీ న్యాయవాది నరసింహులు, నరసింహులు, వెంకటరమణమ్మ దంపతుల కుమారులు వీరాంజనేయ ప్రసాద్, లక్ష్మీనారాయణ, రజనీకాంత్, బాలరాజు, కోడళ్ళు వరలక్ష్మి , శివలక్ష్మి, లక్ష్మి, పార్వతి, వారి కుమారులు , కుమార్తెలు, సాయిబాబా సేవకులు, తదితరులు పాల్గొన్నారు...

# భక్తిశ్రద్ధలతో ఈద్-ఉల్-ఫితర్..





## వక్ఫ్ బోర్డ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు..

**నెల్లూరు, ఆత్మకూరు ఏఎస్ పేట మార్చ్ 21(సీమ కిరణం న్యూస్) :** ఏ.ఎస్.పేట మండలం కేంద్రంలో వెలసిన శ్రీ శ్రీ హజరత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబ్ రసూల్ స్వాముల వారి దర్గా ఆవరణలో గల మదీనా మస్జిద్ లో పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ ను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో చదువుకున్నారు. పండుగ సందర్భంగా రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో దర్గా ఈవో షేక్ మొహమ్మద్ హుస్సేన్ అన్ని ఏర్పాట్లను చేశారు. ముస్లిం సోదరులు ప్రత్యేక నమాజ్ ను ఆచరించి అల్లాహ్ కరుణ కోసం ప్రార్థనలు చేసుకున్నారు. దర్గా,మసీదు ప్రాంగణం భక్తులతో కళకళలాడుతూ కనిపించాయి, పిల్లలు పెద్దలు ప్రతి ఒక్కరు స్నేహభావంతో అలింగనం చేసుకుంటూ ఒకరికొకరు పరస్పర రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లిం మత పెద్దలు శాంతి, సహనం, దయ వంటి మానవీయ విలువలపై ప్రసంగిస్తూ సమాజంలో ఐక్యత, సౌహార్దత మరింత బలపడాలని ఆకాంక్షించారు. "రంజాన్ పండుగ మనందరికీ శాంతి, సౌభ్రాతృత్వం, సంతోషాలు తీసుకురావాలని మత పెద్దలు ఆశీర్వదించారు. రంజాన్ పండుగ సందర్భంగా దర్గాను దర్శించడానికి భక్తులు భారీగా హాజరయ్యారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో నమాజ్ కి వచ్చే స్థానికులు భక్తుల కొరకు ప్రత్యేక షామీయాలు, కూలర్లు, త్రాగునీరు, మజ్జిగ, ఫ్రూట్స్ తోపాటు చికెన్ బిర్యాని, పాయసం పంపిణీ చేశారు. వక్ఫ్ బోర్డ్ ఏర్పాట్లను స్థానికులు భక్తులు మెచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎలాంటి సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్ఐ సైదులు ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు....

# ఘనంగా రంజాన్ వేడుకలు











**డోన్ టౌన్, మార్చి 21,(సీమ కిరణం న్యూస్):** డోన్ పట్టణంలోని ఈద్గా ప్రాంగణంలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొని ముస్లిం సోదరులకు హృదయపూర్వక ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మత సామరస్యాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ఆకాంక్షించారు. ముస్లిం సోదరులు ఐక్యంగా నమాజ్ నిర్వహించడం ద్వారా దేశానికి శాంతి, ఐక్యత కలగాలని ఎమ్మెల్యే ఆశించారు. ప్రజలను ఆశీర్వదిస్తూ పండుగ యొక్క ఆధ్యాత్మికత మరియు ప్రాధాన్యతను వివరించారు. ఈద్ పండుగ ప్రతి ఇంటిలో ఆనందాన్ని నింపాలని, సమాజంలో పరస్పర గౌరవం మరింత బలపడాలని ఆయన తెలిపారు. మత భేదాలు లేకుండా అందరూ కలిసి జీవించడం ద్వారానే నిజమైన శాంతి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈద్ పండుగ మానవత్వం, ప్రేమ, ఐక్యతకు ప్రతీకగా నిలవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, ముస్లిం మత పెద్దలు, యువకులు, చిన్నారులు మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# చెరువులో గల్లంతైన వ్యక్తి మృతి



**ప్యాపిలి మార్చ్ 21 (సీమ కిరణం న్యూస్) :** మండల పరిధిలోని ఊటకొండ చెరువులో శుక్రవారం గల్లంతైన వ్యక్తి మృతి చెందినట్లు శనివారం అధికారులు ధృవీకరించారు. అధికారులు తెలిపిన వివరాల మేరకు గోపాలనగరం గ్రామానికి చెందిన వెంకటకృష్ణ (32) తన స్నేహితులతో పారువేట రోజున సరదాగా ఊటకొండ గ్రామ శివారులోని చెరువుకు ఈతకు వెళ్ళాడు ప్రమాదవశాత్తు చెరువులో మునిగిపోవడంతో అతడి స్నేహితులు కుటుంబ సభ్యులకు, గ్రామ ప్రజలకు సమాచారం ఇవ్వగా వారు అధికారులకు ఫిర్యాదు చేయగా అధికారులు గజ ఈతగాలను, రెస్క్యూటీమ్ ను రప్పించి శుక్రవారం పొద్దు పోయేదాకా ముమ్మరంగా గాలించిన మృతదేహం లభ్యం కాలేదు. తిరిగి శనివారం ఉదయం కూడా గాలింపు చర్యలు చేపట్టడంతో చెరువులో నుండి మృతదేహాన్ని వెలికి తీశామని అనంతరం పోస్ట్మాస్టర్ నిమిత్తం డోన్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించామని మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిపారు. జలదుర్గం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఘనంగా అమరజీవి అప్పారి వెంకటస్వామి 25వ వర్ధంతి







**డోన్ టౌన్,మార్చి 21,(సీమ కిరణం న్యూస్),:** డోన్ ప్రాంతీయ కార్యాలయం లో ఈరోజు శనివారం అమరజీవి అప్పారి వెంకటస్వామి 25 వ వర్ధంతి కార్యక్రమాన్ని యూటీఎఫ్ డోన్ మండల అధ్యక్షులు సుదర్శన్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ముందుగా అప్పారి వెంకటస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడంజరిగింది.కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు సుబ్బారెడ్డి,నంద్యాల జిల్లా గౌరవాధ్యక్షులుద సుబ్బారాయుడు,జెవివి రాష్ట్ర సహాధ్యక్షులు మాణిక్యం శెట్టి,రాష్ట్ర పూర్వ గౌరవాధ్యక్షులు నరసింహుడు,నంద్యాల జిల్లా కార్యదర్శి అబ్దుల్ లతీఫ్,జెవివి నంద్యాల జిల్లా అధ్యక్షులు రామ మూర్తి,డోన్ మండల అధ్యక్షులు సుదర్శన్ మాట్లాడుతూ అప్పారి పేరు వింటే ఉపాధ్యాయ లోకానికి గుర్తుకు వచ్చేది త్యాగం, కఠిన త్వం,ముక్కుసూటి తనం, అందరినీ ఆకట్టుకునే నైజం,, టీచర్ల గురించే కాదు ,వారి కుటుంబాల గురించి, కార్మిక వర్గం గురించి,అణగారిన బడుగు బలహీన వర్గాల పట్ల ఎలా వ్యవహరించాలో నిర్వహించే కార్యక్రమాలు గుర్తు కు వస్తాయి.అనేక అంశాలు ఆయనను చూసి నేర్చుకోవాలి.సంఘంలో అవకాశవాదానికి చోటు ఇవ్వని గొప్ప కామ్రేడ్...18 సంవత్సరాల సర్వీసు ను తృణప్రాయంగా వదిలి విజయవాడ రాష్ట్ర కార్యాలయానికి వచ్చి విశాలాంధ్ర లో ఉపాధ్యాయ ఉద్యమాన్ని అన్ని జిల్లాల కు విస్తరింప జేసిన ప్రణాళిక రూపకర్త.మన జిల్లా ఉద్యమానికి ఎంతో గైడెన్స్ ఇచ్చి, ఎక్కువ సమయం కేటాయించి విస్తరణ కోసం ఆయన కృషి చెప్పుకోదగ్గది.అప్పటికే గజపతినగరం కేంద్రం గా మన జిల్లా సీనియర్ నాయకులతో అనేక పర్యటనలు , సభ్యత్వ నమోదు,అప్పటి సెంటర్ క్లాస్ లకు వెళ్ళడం వీటన్నింటిలో అప్పారి మన జిల్లా ఉద్యమానికి సహకరించారు.అదే సమయంలో 1994..95 సూటా ఆర్గనైజేషన్ ద్వారా డిస్ సి అభ్యర్థులు ఉద్యోగాలు కోసం చేసిన పోరాటం మన జిల్లా ఉపాధ్యాయ ఉద్యమ విస్తరణకు దోహదపడింది.ఈ ఉద్యమం నిర్వహణలో, ఉద్యోగాలు వచ్చిన అందరికీ యుటిఎఫ్సభ్యులు గా చేరడానికి జరిగిన మొత్తం కృషిలో అప్పారి గైడెన్స్ కీలకమైనది సరిగ్గా అదే సమయంలో పార్వతీపురం డివిజన్ కి యుటిఎఫ్ విస్తరణ, అలాగే ఐటిడిఎ టీచర్స్ లో చొరబాటు తో అనేక మండలాల్లో యు టీ ఎఫ్ నిర్మించగ లిగాము.ఆనాడు ల్యాండ్ లైన్ ఫోన్,ఉత్తరాలు తప్ప వేరే కమ్యూనికేషన్ లేదు..ఆ కాలమంతా టీచర్లు రాసే ఉత్తరాలకు స్వయం గా అప్పారి గారే పోస్ట్ కార్డు లపై జవాబులు రాసి పంపేవారు. స్పెషల్ టీచర్ గా 1990 లో చేరిన తరువాత సర్వీసు అంశాలపై గల సందేహాలను కార్డు పై రాస్తే తిరిగి సమాధానం 3 రోజుల్లో వచ్చేది.అక్షరాస్యత ఉద్యమం, సైన్స్ ఉద్యమం పట్ల టీచర్స్ కు అవగాహన కలిగించేవారు. సూటా పోరాట ఫలితంగా మన వాళ్ళు ఉద్యోగాల్లో చేరిన తరువాత రౌండ్ మహల్ లో అప్రెంటీస్ టీచర్లు అందరికీ విస్తృత సమావేశం జరిపి ఎక్కువ మంది నీ మన సంఘములో చేరేలా కృషి చేశారు..అటువంటి సంఘాన్ని కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత మనకు అప్పగించి వెళ్ళారు...అప్పారి నుండి నాయకులు, కార్యకర్తలు అనేక విషయాలనునేర్చుకోవాలి.నైతికత పై నొక్కి చెప్పేవారు.సంఘం బలంగా ఉండాలంటే ఐక్యత చాలా కీలకం అని జరిగిన అనేకసంఘటనలను క్లాస్ లలో చెప్పి వివరించేవారు.ఆర్థిక క్రమశిక్షణ ఆయనను చూసి నేర్చుకోవాలి మన పత్రిక పితామహుడు.వేర్పాటువాద ఉద్యమాలు,అస్తిత్వ ఉద్యమాలు జరిగే టపుడు సంఘానికి స్పష్టమైన నిర్ణయాలు తెలియచేసే వారు.ఈనాటి మన సంఘం నిర్మాణం,ఉద్యమాలు, తద్వారా ఫలితాలు ఆనాటి అప్పారి, వెంకటస్వామి లాంటి మరికొంతమంది త్యాగధనుల త్యాగాలను ఎన్నడూ మరిచిపోలేము.కావున వారు చూపిన మార్గమే సరైన మార్గం గా పయనిస్తామని, బలమైన విద్యా వ్యవస్థ కోసం కృషి చేసిన అమరజీవి అడుగుజాడల్లో మనమందరం కలిసి నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు రామ మూర్తి,డోన్ మండల సహాధ్యక్షులు శంషాద్ మేడం ,జిల్లా సాంస్కృతిక విభాగం నాయకులుసంజీవరాయుడు , చంద్రమోహన్, అమీర్ బాషా, ప్రసాద్, రామకృష్ణుడు, లక్ష్మీనాయక్, అంజనప్ప, మురళీకృష్ణారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, గోపాల్, నాగరాజు, పృథ్వీ, లక్ష్మయ్య, శివనాగన్న, తదితరులు పాల్గొన్నారు.

